కథ

# దేవుడు ఆలోచనలో పడ్డాడు

లంబాడా తండా.

ఓ లంబాడా మహిళ ప్రసవ వేదన పడుతోంది. ఆవిడ భర్త కంగారుగా గుడిసె ముందు పచార్లు చేస్తున్నాడు. ఆ మహిళ ఉండుండి నొప్పులు పడుతోంది. ''నేనిక బ్రతకలేను... చచ్చిపోతా..'' అంటోంది.

''అలా అనమాకే... మనకు బిడ్డ పుడతాడు. పైసలొస్తయే..'' భర్త ఓదార్పు అది.

''నిజ్జంగా పైసలొస్తయా'' ఆ మహిళ అంత ప్రసవ వేదనలోనూ అడిగింది.

''అంతకు ముందు నిరుడు రాలేదా పైసల్... యింకా యిప్పుడు ఎక్కువిస్తరట.'' భర్త చెప్పాడు ఆనందంగా.

ఆ మహిళ నొప్పులు పడుతూనే వుంది.

గత అయిదారేళ్లుగా ఆ మహిళ ఇద్దరు బిడ్డలను ప్రసవించింది. తన కన్న ప్రేమను, ప్రేమపాశాన్ని 'డబ్బు'గా మార్చుకొని అమ్మేసింది.

★ ★ ★

ఆ గుడిసె బయట లంబాడా మహిళ మొగుడితోపాటు మరో యిద్దరు వ్యక్తులు కూడా వున్నారు. వాళ్ళిద్దరూ మొగుడు పెళ్ళాలు కాదు. ఓ దత్తత సంస్థకు చెందిన వాళ్లు. ఆవిడ రోజూ దాదాపు రెండు వందల కిలోమీటర్లు తన కారులో తిరుగుతుంది.

గిరిజన గ్రామాలను, లంబాడా తండాలను దర్శించి, వాళ్ళ (ఆ గిరిజన తండాల) పేదరికాన్ని గుర్తుచేసి, గర్భిణీ స్త్రీలను గుర్తుపట్టి 'ఎర' వేయడం మొదలుపెడుతుంది. తర్వాత నెలనెలా ఆ గర్భిణీ స్త్రీ గురించి 'ప్రత్యేక శ్రద్ధ' మొదలవుతుంది.

నెలలు నిండి, ప్రసవించేక, కొంత డబ్బు నాణేల చిన్న చిన్న కరెన్సీ (ఎక్కువ డబ్బు ఇస్తున్నట్టు భ్రమింపజేయడానికి) వాళ్ళ అందించి ఆ బిడ్డను కొ..నే..స్తా..రు.

తమ పేదరికానికి ఈ అమ్మకం. అ..మ్మ..కం మంచి వ్యాపారంగా అనిపిస్తుంది వాళ్ళకు.

★ ★ ★

నొప్పులు పడుతోన్న మహిళ హృదయ విదారకంగా అరిచింది. ఆ వెంటనే బి ఏ..డు..పు.

గుడిసె బయట మహిళ ఏర్పాటు చేసి మంత్రసాని వచ్చి, ''ఆడపిల్ల'' అని చెప్పింది.

ఆ మహిళ మొగుడు లోపలికి వెళ్ళి, తన భార్యవైపు ఆనందంగా చూసేడు. బిడ్డ వైపు చూసే ఉద్దేశం లేదో, మొహం చెల్లలేదో బయట నిలుచోన్న మహిళ లోపలికి వచ్చింది.

ఓ చిన్న చెక్కుడు సంచీలాంటిది యిచ్చింది. అందులో అయిదు రూపాయల నాణేలు రెండు వందలు, అంటే వెయ్యి రూపాయిలు- బరువుగా..మరో చేత్తో పది రూపాయల నోట్ల కట్ట యిచ్చింది.

తల్లి పక్కనే పడుకున్న ఆ బిడ్డ గుక్కపట్టి ఏడుస్తోంది.

ఆ బిడ్డను తన చేతుల్లోకి తీసుకుంది ఆ మహిళ.

''త్వరగా నీళ్ళోసుకో... మళ్లీ యింత డబ్బు వస్తాది.'' ఆ మహిళ చెప్పి బయటకు నడిచింది.

తొమ్మిది నెలలపాటు తల్లి గర్భంలో పెరిగి, తల్లి పేగు తెంచుకొని పుట్టిన బిడ్డ, కళ్ళు తెరిచి.. కళ్ళ ముందు జరుగుతోన్న ఈ 'వికృత వ్యాపారాన్ని' చూస్తూ కూడా ఏమనలేక ఏడుస్తోంది.

★ ★ ★

న్యూయార్క్.

జెర్సీ ఫైర్ ప్లేస్ ముందు కూచుని చలి మంట కాచుకుంటోంది. అరచేతులను ఫైర్ ప్లేస్ ముందు వుంచి, ఆ చేతులను చెంపలకు అన్చుకుంటోంది.

ఆ చెంపల కిందుగా కన్నీళ్లు రాలిపోతూ..

''ఏయ్..జెర్సీ డాలింగ్..వాటీజ్ దిస్..''

ఆమె భర్త జేమ్స్ భార్య భుజాలు పట్టి కుదుపుతూ అన్నాడు.

భర్త చేతులను తీసేసింది. రెస్ట్‌లెస్‌గా వుందామె.

''వాట్ యార్..!'' అడిగాడు జేమ్స్, భార్య మొహంలోని సీరియస్‌నెస్ గమనించి.

''నీకు తెలియదా జేమ్స్..'' అడిగింది సూటిగా మొగుడి కళ్ళలోకి చూస్తూ.

నలభై ఏడేళ్ళ జేమ్స్ మౌనంగా వుండిపోయాడు. అతను వ్యాపార ప్రపంచంలో నెంబర్ వన్ టైకూన్. మార్కెట్‌లో కొత్త కొత్త వస్తువులను క్రియేట్ చేసి, మార్కెట్ చేసి, క్లిక్ చేయగల సమర్థుడు అయిన జేమ్స్, తమ కోసం..తమ జీవితంలో బోసి నవ్వులు కురిపించే 'బిడ్డ'ను క్రియేట్ చేసుకోలేకపోయాడు.

వాళ్ళ పెళ్ళయి పాతికేళ్ళయింది. లోపం అతనిలోనే వుంది. వాళ్ళకు పిల్లలు పుట్టరు. పిల్లల మీద ప్రేమతో జేమ్స్ జెర్సీని మరో పెళ్ళి చేసుకోమన్నాడు. ఎందుకంటే జెర్సీకి పిల్లలంటే ప్రాణం. అక్కడ అవి మామూలే అయినా జెర్సీ ఒప్పుకోలేదు.

జేమ్స్ జీవితంలో నుంచి తప్పుకోవడానికి ఆమె సుముఖంగా లేదు. ఒక విధంగా విదేశాల్లో పుట్టిన ఇండియన్ సెంటిమెంట్స్ వున్న స్త్రీ ఆమె.

''జేమ్స్..మనం ఓ యిండియన్ 'కిడ్'ని అడాప్ట్ చేసుకుందాం.'' అంది జెర్సీ.

''వా...ట్''

''యస్ జేమ్స్. నేను ఓ ఆర్గనైజేషన్‌ని కాంటాక్ట్ చేసాను. వాళ్ళ కరెన్సీలో ఓ నాలుగైదు లక్షలు యిచ్చేస్తే చాలు.''

''మనకు డబ్బు ప్రాబ్లెం కాదు జెర్సీ. బట్, మన కడుపులో పుడితేనే మన పాపా..మనం పెంచుకుంటేనే మన పాప కాదా?''

''ఓ.కె. జెర్సీ..యాజ్ యు విష్..''

జెర్సీ జేమ్స్ గుండెలో తల పెట్టింది నిశ్చింతగా. ఆమెకు యిప్పుడు ఆనందంగా వుంది. తనింట్లో ఓ బుల్లిపాప, తనకిష్టమైన బార్బీ ఫ్రాక్‌లో..బుల్లి బుల్లి అడుగులు వేస్తూ 'మా..మ్' అని పిలుస్తూ..కేరింతలు కొడుతూ..తమ జీవితంలో కొత్త ఆనందాన్ని నింపుతూ.

★ ★ ★

దత్తత కేంద్రం.

త సంస్థను నిర్వహిస్తోన్న మహిళ అ త్సా హంగా, తన సంస్థలో వున్న పసిబిడ్డ ను చూపిస్తోంది.

విశాలమైన ఆ హాలులో వరుసగా ఊయల్లో పసిబిడ్డలు వున్నారు. ఎక్కడ పుట్టారో వాళ్ళకే తెలియదు. తల్లి ఒడి మరిచిపోయారు. తల్లి పాల ధార తెలియదు. ఇక్కడ తాము 'అమ్మకాల' వస్తువులం అనీ తెలియదు.

జెర్సీ ఆ ఊయలల్లో వున్న పసిబిడ్డలను చూస్తోంది.

''జేమ్స్! ఈ బేబీ ఎంత వ ద్దొస్తోందో..'' అంది ఓ ఊయలలో వున్న సిబిడ్డను చూపిస్తూ.

రోజుల పసికూన..

జెర్సీ ఆ పాపను చేతుల్లోకి తీసుకు ది. అప్పటివరకూ ఏడ్చిన ఆ పాప, హఠా గా తన ఏడుపు ఆపింది. జెర్సీ ఆ పాపను న గుండెలకు హత్తుకుంది.

ఆ పాప జెర్సీ గుండెల మధ్య వెచ్చదనాన్ని ఆస్వాదిస్తోంది. కన్న తల్లి ఒడి కన్నా వెచ్చగా వుంది. ఆశగా తన ఆక తీరే మార్గం అన్వేషిస్తోంది.

జేమ్స్ బ్రీఫ్‌కేస్ ఓపెన్ చేసాడు. ఇ యన్ కరెన్సీలో ఆరు లక్షలు చెల్లించాడు. చిర కాల స్వప్నం సాకారమయింది. ఈ కర అత నికి కాగిలాలతో సమానం. తను కొను న్న బిడ్డే తనకు ప్రాణసమానం.

ఆ బిడ్డను తీసుకొని తమ దేశానికి పోవాలి. ఆ బిడ్డతో తమ జీవితాన్ని త్తకో ణంలో మొదలుపెట్టాలి. వాళ్ళు ఎక్కి కారు ఎయిర్‌పోర్టు వైపు వెళ్తోంది. జెర్సీ డిలో పాపాయి. లంబాడా తండాలో, ఓ బాడా మహిళకు పుట్టిన పాపాయే!

★ ★ ★

కారు ఏర్‌పోర్టు ముందాగింది.

ఏర్‌పోర్ట్ ముందు ఏదో కన్‌స్ట్రక్ష వర్క్ జరుగుతోంది.


జేమ్స్ దంపతులు కారు దిగారు.

పాప ఏడుస్తోంది. ఆకలితో ఏడుస్తో ది.

జెర్సీ కంగారు పడిపోయింది. జేమ్

క్షణాల్లో పాపకు ఏం కావాలో అరే చేయడానికి సిద్ధంగా వున్నాడు.

ఏర్‌పోర్ట్ దగ్గర దిగీ దిగగానే నాలుగ కార్లను 'హైర్' చేసి పాపకు కావలసిన పాలసీసా ను,



యింకా యితరత్రా సామాగ్రిని తీసుకురమ్మని పురమాయించేడు.

అయినా ఆ పాప ఏడుపు ఆపడం లేదు. జెర్సీకి ఎప్పుడో చదివిన విషయం గుర్తొచ్చింది. పాపకు తల్లిపాలు శ్రేష్టమని. కానీ తను నిస్సహాయురాలు. పాప ఆకలి తీరాలంటే యిప్పుడు పాలు కావాలి. కనీసం ఏ తల్లి పాలయినా సరే.

జెర్సీ దృష్టి ఎదురుగా కూలి పని చేసుకుంటోన్న మహిళ మీద పడింది. ఆ మహిళ రవిక, పాలతో తడిసిపోతోంది. అయినా ఆమె అదేమీ పట్టించుకోవడం లేదు. పని చేసుకుపోతూనే వుంది.


జెర్సీ ఆ లంబాడా మహిళను పిలిచింది. ఆ మహిళ తన మొగుడితోపాటు వచ్చింది.


''నా బిడ్డకు పాలు కావాలి. నువ్వు నా బిడ్డకు పాలు యిస్తే నీకు ఈ డబ్బు యిస్తాను''

అంటూ బ్యాగులో నుంచి తన చేతికి వచ్చిన కరెన్సీ నోట్లను తీసి ఆ మహిళకు చూపించింది.

పచ్చి బాలింతరాలు..ఆమె వక్షాల్లో పాలు నిండుగా వున్నాయి. ఓ వైపు పాలు పొంగి సల పరం మొదలైంది కూడా.

ముచ్చర్ల రజనీశకుంతల




ఆ లంబాడా మహిళ, ఆమె మొగు... డబ్బు వంక ఆశగా చూసేరు. ఆ డబ్బు ... జీవనోపాధికి పనికివస్తుంది. వెంటనే ... ఒడిలో వున్న బిడ్డను తన ఒడిలోకి తీసుక... రవిక విప్పి, స్తన్యాన్ని ఆ బిడ్డ నోట్లో పెట్టి... ఓ చేత్తో జెర్సీ యిచ్చిన డబ్బులు తీసుకుం...

ఆ పసికూన చిత్రంగా పాలు తాగడం లే... పాలు కారిపోతూనే వున్నాయి. తన ఆకలి తీ... కోవడానికి ఆ పాప నిరాకరిస్తోంది.

ఏ తల్లి స్తన్యధార అమృతధారో..ఆ ...ల్లి స్తన్యధారనే నిరాకరిస్తోంది. ...డబ్బు కోసం...తనని నవమాసాలు మోసి, ... మరొకరికి అమ్మిన అమ్మను గుర్తుపట్టి..గు... పట్టింది.

ఆ డబ్బు కోసమే తన స్తన్యాన్ని, తన బి... అందివ్వాల్సిన అమృత ధారని అమ్ముకున్న ...ల్లి 'వ్యాపార ప్రేమ'ను చూసి, ఆ పాప పాలు తా... నికి నిరాకరించి, గుక్క పట్టి ఏడుసు... ఏడుస్తూ ఊపిరి బిగపట్టింది. ఫలితం.

పాప చచ్చిపోయింది.

కొద్ది క్షణాలైనా తమ బిడ్డగా బ్రతికిన ... పాప కన్ను మూయడం చూసి గుండె పగిలే... ఏడ్చింది జెర్సీ..ఏడుస్తూనే వుంది.

★ ★ ★

దేవుడు ఆ పాప ముందు 'దోషి'... వున్నాడు.

''నువ్వెందుకు బలవంతంగా ఊపిరి తీ... కున్నావు?'' దేవుడు ఆ పాపను అడిగేడు.

''నాకు బ్రతకాలని లేదు కాబట్టి..'' ... పాప చెప్పింది.

''కానీ, నువ్వు బ్రతకాలని నీ నుదుట రాసేక కూడా..''

''మీ నుదిటి రాత నచ్చకే..నేను ప్రాణాలు విడిచేను..''

''ఎందుకు?''

''ప్రపంచంలోనే కాదు, సృష్టిలోనే తల్లి ప్రేమ గొప్పది అంటారు. ఆ తల్లిప్రేమ 'వ్యాపార ప్రేమ'గా మారింది. నా తల్లి నన్ను పొత్తిళ్ళలో నుంచే అమ్మింది. చివరికి నా ఆకలి తీర్చడానికి కూడా 'రేటు' పెట్టింది. నన్ను గర్భంలో మోయకపోయినా, తల్లి ప్రేమను జెర్సీలో చూసేను క్షణాల అనుబంధంలోనే. నేను కన్నుమూసేసరికి గుండె పగిలేలా ఏడ్చింది. అదే నా కన్నతల్లి, నిర్దాక్షిణ్యంగా నన్ను అమ్మింది.

ప్రభూ... పూర్వజన్మ సుకృతమనో, పాప ఫలితమనో..నువ్వు విచిత్రాలు చేసి, మా జీవితాలతో ఆడుకోకు. దయచేసి నీ సృష్టిలో ఓ ప్రాణిని అయిన నాకు ఓ వరం యివ్వు'' వేడుకుంది ఆ పాప.

''ఏమిటది?'' దేవుడు అడిగాడు.

''బిడ్డను అక్కున చేర్చుకుని, బిడ్డ కోసం తపించి, బిడ్డకోసమే బ్రతికే తల్లులకే..తల్లి అయ్యే వరం అను గ్రహించు. ఎంతోమంది పిల్లల కోసం తపిస్తున్నారు. ఏ తల్లి బిడ్డయినా అక్కున చేర్చుకొని, తమ బిడ్డలుగా ప్రేమగా, ఆర్తిగా గుండెలకు హత్తుకొని మురిసిపోతున్నారు. అలాంటి నిస్సంతులను అనుగ్రహించు. వాళ్ళ కడుపున మమ్మల్ని పుట్టించు.

అంతేకానీ, పుట్టిన వెంటనే కుప్పతొట్టిలో పారేసే తల్లులకో, పసిగుడ్డులను 'డబ్బు'కు అమ్ముకునే అమ్మలకో, మమ్మల్ని బిడ్డలుగా పుట్టించకు. పుట్టించినా మృత శిశువులుగా పుట్టించు. ఊహ తెలియని, గొంతు విప్పి మా బాధ చెప్పుకోలేని నిస్సహాయతను గమనించి మాకు 'అమ్మఒడి'ని దూరం చేయకు'' ఆ పాప దేవుడి ముందు చేతులు జోడించి వేడుకుంటోంది 'మమ్మల్ని అక్కున చేర్చుకునే అమ్మే' కావాలి. అంగడిలో అమ్ముకునే అమ్మ కడుపున పుట్టించొద్దని...

దేవుడు ఆలోచనలో పడ్డాడు.

(అమ్మ ఒడిలో నుంచి అంగడిలో 'అంగడి సరుకుగా' మారే పిల్లల హృదయ విదారక వార్తా కథనాలు చదివేక...

-రచయిత్రి)

## భానుప్రియ టెలీసీరియల్స్

టి.వి.సీరియల్స్‌లో చాలా బిజీ అయిపోయిన భానుప్రియ ఓ మంచినటి, ఓ మంచి డాన్సర్. టి.వి.సీరియల్స్‌తో నటిస్తే వచ్చే పేరు కంటే, ఓ మంచి డాన్సర్‌గా స్టేజీ పెర్ఫామ్స్ ఇస్తే ఇంకా గొప్ప పేరొస్తుందని తెలీదో ఏమో భానుకి! ఈమధ్యే ఓ సినిమాకి సైన్ చేసిందట. సినిమా పేరు 'నైనా'. మలయాళ హీరో జయరామ్ హీరో. కానీ భానుప్రియది పూర్తిగా కామెడీ రోల్! మరి ఏమవుతుందో ప్రేక్షకులే తీర్పు చెప్పాలి!

-రాధ

